# చరిత్రలకు నిదర్శనం దేవాలయాలు

**నడిగుడెం ఫిబ్రవరి 16 మనం న్యూస్:** చరిత్రకు నిలువెత్తు నిదర్శనం దేవాలయాలని కోదాడ శాసన సభ్యుడు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని శ్రీ బాలా కోటేశ్వరీ స్వామి దేవాలయం కొండ మీదకి రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... ఆలయాల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఆలయాన్ని అభివృద్ధి చేస్తుందని పేర్కొన్నారు. భారాసా ప్రభుత్వం అన్ని కులమాతాల విశ్వసాలకు సముచిత స్థానం ఇస్తుందని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, రాబోయే శివరాత్రికి ఈ ఆలయ జాతరకు విచ్చేసే భక్తులకు వసతులలో ఏలాంటి లోటుపాట్లు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లంని ఆలయ సభ్యులు సన్మానించారు.



ఈ కార్యక్రమంలో జడ్పిటీసి బాణాల కవిత, సొసైటి చైర్మన్ పుట్టరమేష్, అనంతరగిరి ఎంపిపి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు శ్రీనివాసరావు, చంద్రయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు నూకపంగు వీరయ్య, ప్రమీల, వెంకన్న, పుల్లరెడ్డి, రమేష్, ధన్వంతరెడ్డి, జానీమీయా, బిక్షం, ఖాసీం, శ్రీను, సయ్యద్, హుస్సేన్, ఉపేందర్, భాస్కర్, ప్రసాద్, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకంను సద్వినియోగం చేసుకోవాలి



**నడిగూడెం, ఫిబ్రవరి16(మనం న్యూస్):** రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకంను ఉపయోగించుకోవాలని సీఎస్సీ కేంద్ర నిర్వాహకులు శివ తెలిపారు. భారత, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య బీమా పథకం ఆరోగ్యశ్రీ( ఆయుష్మాన్ భారత్) పథకంలో రేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరు లబ్దిదారులుగా చేరాలని కోరారు. ప్రతి సంవత్సరం అర్హులైన ప్రతి కుటుంబానికి వైద్య చికిత్సల నిమిత్తం ఉచితంగా రూ. 5లక్షల వరకు సహాయం ఈపథకం ద్వారా అందుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలలో వైద్యసేవలు ఉచితంగా పొందవచ్చన్నారు. లబ్దిదారులు ఆరోగ్య శ్రీ(ఆయుష్మాన్ భారత్) కార్డు పొందటానికి మొదటగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. ఈకేవైసీ చేయించుకునేందుకు సిఎస్సీ క్యాంప్ కార్యాలయం నడిగూడెం మండల కేంద్రంలో రామాలయం ఎదురుగా గల ప్రాధమిక పాఠశాల యందు ప్రతిరోజు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సాయంత్రం మూడు గంటల నుండి 7గంటల వరకు క్యాంపు నిర్వహిస్తున్న తెలిపారు. రేషన్‌కార్డు తీసుకొని లబ్దిదారులు హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాల కోసం 7661009494 ఫోన్ నెంబర్‌ను సంప్రదిగలరని తెలిపారు.

# పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి16(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం జరిగిన పలు శుభకార్యాలకు తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. రామన్నగూడెం వీకే ఫంక్షన్‌హాల్లో , పర్సాయపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు తొట్టె లింగయ్య గారి కుమార్తె నూతన పట్టు వస్త్రాల ఆలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించి, అర్వపల్లి శ్రీరామఫంక్షన్‌హాల్లో తావిటి పరమేష్ గారి కుమారుడి వివహా వేడుకల్లో హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. అలాగే అడివెంల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నోముల వెంకన్న గారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

**బందెల అర్వపల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే........**



జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామ ఆవాసం సీతరాంపురం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బందెల అర్వపల్లికి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించారు.

# యాదవ సంఘం అధ్యక్షుని ఎన్నిక

**నాగారం, ఫిబ్రవరి16(మనం న్యూస్):** నాగారంబంగ్లా యాదవ సంఘం అధ్యక్షునిగా కన్నెబోయిన అనిల్‌యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాగారం బంగ్లా యాదవ సంఘం అధ్యక్షునిగా కన్నెబోయిన అనిల్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యాదవ సంఘం సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా యాదవ సంఘం అధ్యక్షులు కన్నెబోయిన అనిల్‌యాదవ్ మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో యాదవ సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యాదవుల అభివృద్ధికై తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు భయ్యం లింగయ్య, తుడుసు శంకర్, కార్యదర్శి ఆవుల వెంకన్న, వీరయ్య, యాదయ్య, ఇస్తారి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




# యూరియా కోసం తప్పని తిప్పలు

**ఆత్మకూర్ (ఎస్), ఫిబ్రవరి16(మనం న్యూస్):** రైతు సంక్షేమం పేరుతో కొందరు పాదయాత్రలు రైతు రుణమాఫీలు, రైతు బంధువులు, వ్యవసాయ రంగానికి సబ్సిడిలు అంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకప్పుడు ఉపన్యాసాలు చేస్తూ ఉన్నప్పటికి యూరియా కోసం రైతులు పోరాటాలు తప్పడం లేదు. గురువారం ఆత్మకూర్ ఎస్ మండలం నెమ్మికల్ పీఏసీఎస్ కేంద్రంలో ఆగచాట్లు పడుతున్నారు. యూరియా సప్లైలో అంతరాయం ఏర్పడడం కారణంగా గత కొద్ది రోజులుగా యూరియా కోసం రైతులను ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో కంటే ఏడాది యూరియా సప్లైలో కొత ఉండడం కారణంగా రైతులకు సరైన మోతాదులో దొరకడం లేదని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సరిపడా యూరియాని అందజేయాలని డిమండ్ చేస్తున్నారు.




# విద్యుత్ కోతలకు నిరసనగా వలిగొండలో కాంగ్రెస్ రాస్తారోకో

**వలిగొండ, ఫిబ్రవరి16(మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న విద్యుత్ కోతలకు నిరసనగా గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని భువనగిరి నల్లగొండ వెళ్లే ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సంధర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24గంటల నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నామని గప్పాలు కొడుతూ కోతలను విధిస్తూ రైతులను మోసం చేస్తుందని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేఖ నిర్ణయాలు తీసుకోవడం వలన రైతాంగం నష్టపోవాల్సి వస్తుందని, నాణ్యమైన కరెంట్ ఇవ్వకపోవడం వలన లోఓల్టేజీతో మోటర్లు కాలిపోతున్నాయని అన్నారు. ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని, కింది స్థాయి అధికారులకు ప్రభుత్వ ఆదేశాలు అందాయని, రాత్రి వేళల్లో రైతులు బోరుబావుల దగ్గరకు వెళ్లాలంటే ఇబ్బందిగా మారిందని అన్నారు. ఏప్రిల్ నెలలో మరోసారి విద్యుత్ చార్జీలు పెంచే ప్రతిపాదనలు విరమించుకోవాలని, 24గంటల సక్రమంగా కరెంట్‌ను సరఫరా చేసి లోఓల్టేజి అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, నాయకులు వాకిటి అనంతరెడ్డి, యుగేందర్‌రెడ్డి, పలుసం సతీష్, కాసుల వెంకన్న, బత్తిని లింగయ్య, సహదేవ్, పబ్బు సురేందర్, పల్లెర్ల సుధాకర్, లింగారెడ్డి, వెంకటేశం, రాములు, షర్ఫుద్దీన్, తిరుపతయ్య, ధనుంజయ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.




# కూరెల్ల అహల్యకు పిహెచ్‌డీలో డాక్టరేట్

**ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి16(మనం న్యూస్):** మల్కాజ్గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ సాంస్క్రిట్‌గా పనిచేస్తున్న కూరెల్ల అహల్యకు ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్‌డీలో డాక్టరేట్ ప్రకటించింది. సంస్కృత డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసర్ నీలకంఠం పర్యవేక్షణలో కాంట్రిబ్యూషన్ ఆఫ్ ప్రొఫెసర్ రవ్వ శ్రీహరి టు సంస్కృతం లాంగ్వేజ్ అండ్ లిటరేచర్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను అహల్యకు డాక్టరేట్ ప్రధానం చేయబడింది. ఆత్మకూర్(ఎం)మండలం కూరెళ్ల మండలంలో జన్మించిన అహల్య జడ్పీహెచ్‌లో ప్రాథమిక విద్యను, గురుకుల పాఠశాల చౌటుప్పల్‌లో హైస్కూలు విద్యను, ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎంఏ సంస్కృతం ఎంఫిల్ పూర్తి చేశారు. అహల్య తండ్రి కూరెల్ల మల్లయ్య ఆమెను ఎంతో కష్టపడి చదివించారు. తన బాబాయి కూరెల్ల పెంటయ్య మార్గదర్శకత్వంలో సంస్కృత విద్యలో అహల్య ప్రొఫెసర్ స్థాయికి ఎదిగారు. ఈ సంధర్బాన్ని పురస్కరించుకుని కూరెల్ల గ్రామ జడ్పీహెచ్ఎస్ సహ విద్యార్థి బృందం విద్యాసాగర్‌రెడ్డి, యశ్వంత్‌కుమార్, గోపాల్, ఉప్పల నరసింహ, నర్మద, ఝాన్సీ, సుధాకర్‌రెడ్డి, వెంకటేష్‌లు అహల్యను సన్మానించి అభినందనలు తెలిపారు.



# టీయూడబ్ల్యూజే చింతపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక

**చింతపల్లి ఫిబ్రవరి 16(మనం న్యూస్):** టీయూడబ్ల్యూజే చింతపల్లి మండలంలో నూతన కమిటీని దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు ఆంజనేయులు యాదవ్ సమక్షంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటేశ్వరనగర్‌కు చెందిన కేశగోని పరమేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా పుప్పాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా పీఠం వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా జెల్లా నరసింహ, కోశాధికారిగా పోల ఆశోక్, ప్రచార కార్యదర్శిగా కేశగోని వెంకటేష్, కార్యవర్గ సభ్యులు జి.వెంకటేశ్వర్లు(బాబు), వనమాల వెంకటేష్, కే.కొండల్, ఎం.శేఖర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సభ్యులు అధ్యక్షుడ్ని సన్మానించారు.



# శ్రీ లక్ష్మీ నరసింహునికి వైభవంగా లక్ష పుష్పార్చన





**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి16(మనం న్యూస్):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో గురువారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని లక్ష పుష్పార్చన పూజలు వైభవంగా కొనసాగాయి. వేకువజామున సుప్రభాతంతో స్వయంభువులను మేల్కొలిపి ఆచార్యులు నిజాభిషేకం నిత్య సహస్రనామార్చన నిర్వహించారు. ముందుగా ప్రతిష్ట అలంకార మూర్తులను 108 సువర్ణ పుష్పాలతో అలంకరించారు. ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలు, ముత్యాలు, వజ్రాభరణములతో అలంకరించి వేదికపై అధిష్టింపజేశారు. ఆలయ అష్టభుజి ప్రాకార మండపవలో సుదర్శన హోమం, నిత్య తిరుకల్యాణం సాంప్రదాయ రీతిలో కొనసాగాయి.

**రామలింగేశ్వర స్వామి ఆలయంలో ధ్వజారోహణ బేరి పూజలు...**

అనుబంధ ఆలయమైన శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా గురువారం ధ్వజారోహణ బేరిపూజ, దేవతా ఆహ్వానం, అగ్ని ప్రతిష్ట కార్యక్రమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి నరసింహమూర్తి, పర్యవేక్షకులు శంకర్‌నాయక్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

**స్వామివారి బ్రహోత్సవ ఆహ్వానపత్రిక అందజేత...**

స్వామివారి బ్రహోత్సవాల సంధర్భంగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే, విప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి, దేవాదాయ శాఖ కమీషనర్‌కు స్వామి వారి బ్రహోత్సవాల ఆహ్వానపత్రిని ఈవో రామకృష్ణారావు అందజేయడం జరిగింది.

**స్వామివారి నిత్యరాబడి...**

స్వామివారికి వివిధ శాఖల నుండి రూ.19,99,735 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం: బాలునాయక్

**....చింతపల్లి మండలంలో జోరుగా కొనసాగుతున్న హత్‌సే-హత్ జోడో యాత్ర**

**.....కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉపొంగిన ఉత్సావం**





**చింతపల్లి ఫిబ్రవరి 16(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీతోనే ఉమ్మడి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ హత్‌సే-హత్ జోడో పాద యాత్రగురువారం నిర్వహిస్తున్నారు. మధనాపురం కుర్మేడ్ నుంచి....వింజమూర్, బద్దవారిగూడెం, తిరుమలపురం వరకు యాత్ర జరిగింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాద యాత్రలో పాల్గొన్నారు. ఈ పాద యాత్రలో బాలునాయక్ గ్రామాల్లోని ప్రజల వద్దకు వెళ్తూ ఆప్యాయంగా పలకరిస్తూ....కాంగ్రెస్ పార్టీ అధినేత్రి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందని..సీఎం కేసీఆర్ మాత్రం తెలంగాణను అడ్డు పెట్టుకో ని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, కార్యనిర్వహణాధ్యక్షుడు గుండ్లపల్లి నరసింహా రెడ్డి, గొడుకొండ్ల గ్రామశాఖాధ్యక్షుడు ఎండి.ఖలీల్ బేగ్, ముడిగ మల్లేష్, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, దొంతం సంజీవ రెండ్డి, రాష్ట్ర నాయకులు వూరే లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మునుకుంట్ల శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ కొప్పుల జంగయ్యగౌడ్, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ రవినాయక్, హరినాయక్, కాసారపు యాదయ్య, పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలున్ని బంధువులకు అప్పగించిన బాలల హక్కుల సంఘం నాయకులు

**తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి : కొడారి వెంకటేశ్**



**భువనగిరి, ఫిబ్రవరి16(మనం న్యూస్):** ఇంటి నుంచి పారిపోయి తప్పిపోయిన బాలున్ని బంధువులకు అప్పగించిన సంఘటన గురువారం భువనగిరిలో చోటుచేసుకుంది. బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం జనగాం జిల్లా వడిచర్ల గ్రామానికి చెందిన సాతెల్లి యాకయ్య ఏకైక కుమారుడు భరత్‌కుమార్(12) వడిచర్ల గ్రామంలోని మైమాస్టర్ పబ్లిక్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్నాడు. గురువారం8గంటలకు బడికి వెళ్లకుండా జనగాం బస్టాండ్‌కు వచ్చి బస్ ఎక్కి భువనగిరి వచ్చాడు. భువనగిరిలో ఎక్కడికి వెళ్లాలో తెలియక శ్రీజ గ్యాస్ రిపేర్ షాపు వద్ద కూర్చున్న బాలున్ని చూసిన షాప్ యజమాని ఉడుత రవి బాలున్ని చేరదీసి, భోజనం పెట్టించి బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేశ్‌కు సమాచారం ఇవ్వడంతో బాలుని వివరాలు తెలుసుకుని బాలుని బంధువులు భువనగిరి మండలం బొమ్మాయిపల్లికి చెందిన చింతల మల్లేష్‌కు అప్పగించారు. ఆతరువాత బాలుని తండ్రి యాకయ్యతో మాట్లాడి బంధువులకు అప్పగించిన విషయం తెలియజేశారు. ఈ సంధర్భంగా పిల్లల నడవడిక పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. పిల్లల పట్ల అనునిత్యం తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం అని కోరారు. ఈ సంఘటన పట్ల పలువురు ఆయనను అభినందించారు.

# కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**......ఆడబిడ్డలకు వరం**



**చింతపల్లి ఫిబ్రవరి 16(మనం న్యూస్):** సమాజంలోని ఆడ బిడ్డలకు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కల్యాణలక్ష్మీ చెక్కు వరంగా ఉపయోగ పడు తున్నాయని దేవర కొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్‌అన్నారు. చింతపల్లి మండలానిక చెందిన 29 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను గురువారం ఎమ్మెల్యేఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి ఆమోఘమన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జడ్పీటీసీ సభ్యురాలు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, తహసీల్దార్ విశాలక్షీ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు గున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎంపీటీసీ సభ్యులు కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, సదానందం, రమావత్ కొండల్, గిరి, జగన్, బొడ్డుపల్లి కృష్ణ, శిమర్ల శ్రీను, ఆరేకంటి మురళీ, పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పుస్తక జ్ఞాన సంపదను పెంచుకోవాలి

**– ఏ.కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనీల్‌కుమార్**



**నాగార్జున సాగర్, ఫిబ్రవరి16(మనం న్యూస్):** నిడమనూరు మండలం ముప్పారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 6సంవత్సరాల క్రితం 25వేల రూపాయల విలువ గల లైబ్రరీని ఏ.కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనీల్‌కుమార్ నెలకొల్పడం జరిగింది. గురువారం వారు ఆ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి లైబ్రరీని పరిశీలించి పుస్తక పఠనం యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. వారికి ఇంకా ఏమైనా పుస్తకాలు అవసరమైతే సమకూర్చుతామని హామీ ఇచ్చారు. గ్రంధాలయంను ఉపయోగించుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని అన్నారు. పాఠశాలలో చిన్నారులు జరుపుకుంటున్న స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారి ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకవరం శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, కృష్ణమూర్తి, నాగార్జున, శివాలయం గుడి చైర్మన్ లింగప్ప, కురాకుల కోటేష్, అజేయ్, బీసి నాయకులు కిలారి దుర్గాప్రసాద్‌యాదవ్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు చేయూత

**హుజూర్‌నగర్,ఫిబ్రవరి16,మనంన్యూస్:** మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో రెండు నిరుపేద కుటుంబాని జనచైతన్య ట్రస్ట్ ఆద్వర్యంలో గురువారం 25కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను, కారంగుల కాశీవిశ్వనాథ్ (శివసాయి కిరాణం) పుట్టినరోజు సందర్భంగా జనచైతన్య ట్రస్టను సంప్రదించి 50కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వహకులు వంశీ, సాయి, శివశంకర్‌లు మాట్లాడుతూ... జనచైతన్య ట్రస్ట్ ద్వారా రక్తదాన కార్యక్రమాలు చేపడుతూ ఆపదలో ఉన్నవారికి, నిరుపేదలకు సేవలందిస్తున్నామని, 2వ వార్డు మల్లన్ననగర్‌కు చెందిన యర్ర అచ్చమ్మ, వేముల సైదులు సతీమణి లక్ష్మమ్మ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుకుని జనచైతన్య ట్రస్ట్ ద్వారా బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ ఫౌండర్ పినరాళ్ల వంశీ, అధ్యక్షులు పారా సాయి, పిల్లి శివశంకర్, ఉపేందర్, శివ, నవీన్ పాల్గొన్నారు.



